క్లుప్తంగా

సంక్షేమం, అభివృద్ధిని చూసి పట్టం కట్టండి



కె.జె.పురంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న పార్టీ నాయకులు

మాడుగుల రూరల్: ఐదేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పార్టీ నాయకులు కోరారు. మంగళవారం వారు కె.జె.పురంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధలకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ జామి రమణబాబు, నాయకులు కాళ్ల రాము, కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, ఎం.వి.సత్యనారాయణ, ఆడారి గణేశ్, పీలా శ్రీను, ఆడారి శంకర్, కాళ్ల జగన్, జగ్గప్పారావు, మాలినాయుడు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

12 పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నేడు

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ బుధవారం 12 పంచాయతీల పరిధిలో ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తెలిపారు. ముషిడిపల్లిలో ఉదయం 7:30 గంటలకు ప్రారంభమై కె.ఎం. పాలెంలో 8:30కు, ఎ. కొత్తపల్లిలో 9:15, పెదనందిపల్లిలో 10:00, చిననందిపల్లిలో 10:40, కాశీపురంలో 11:10, నాగయ్యపేటలో 12:10, ఒంటి గంటకు తామరబ్బ పంచాయతీ శివారు గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు. తామరబ్బలో మధ్యాహ్న భోజన విరామం అనంతరం చింతలపూడిలో 3:30, వాలాబులో 5:00, రైవాడలో 6:00, మారేపల్లిలో రాత్రి 8:00 గంటల ప్రాంతంలో ప్రచారం ముగిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

మాడుగుల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం మాడుగులలో స్థానిక పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలు నాయుడు, ఈర్లె అనురాధలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ యడ్ల కళావతి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు జవ్వాది వరహాలు, పోలిమేర చిన్నారావు, పుట్టా మురళీకృష్ణ, యడ్ల హేమంత్, కుక్కర శ్రీధర్, కొట్యాడ భాస్కర్, వేమన గణేశ్, శీలమంతుల వాసు పాల్గొన్నారు.

సిబ్బంది సహకారం మరువలేనిది

పదవీ విరమణ చేసిన అటెండర్ పీర్ సాహెబ్



మాట్లాడుతున్న సన్మాన గ్రహీత షేక్ పీర్ సాహెబ్

రోలుగుంట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పని చేసిన షేక్ పీర్ సాహెబ్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పీర్ సాహెబ్ దంపతులను నోడల్ అధికారి అల్లు సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వరరావు, టైపిస్టు శివ, ఈవోపీఆర్డీ నూకరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ తన స్వగ్రామం రోలుగుంటలో పదవీ విరమణ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సహచర ఉద్యోగుల సహకారన్ని తాను మరచిపోలేనన్నారు.

ఘనంగా జ్ఞాన మల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

కె.కోటపాడు: గొండుపాలెంలో జ్ఞానమల్లేశ్వర స్వామి 16వ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సర్పంచ్ బండారు కనక మల్లీశ్వరి, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మ పాల్గొన్నారు.



కె. కోటపాడులో ఆధునికీకరించిన ప్రభుత్వ ఆస్పత్రి

2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ నాయకులు ఐదేళ్లు ప్రజలతో మమేకమయ్యారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా మైదాన గ్రామాలతోపాటు కొండలు, గెడ్డలు, గుట్టలు దాటి గిరిజన గ్రామాలను సైతం తిరిగారు. అక్కడ వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. ఇదే సమయంలో టీడీపీ చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ తదితర కార్యక్రమాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ఆ పార్టీ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమయ్యారు.



కె.బి.పట్నం నుంచి మాడుగులకు సర్వాంగ సుందరంగా రోడ్డు



సంక్షేమ పథకాలపై వృద్ధులను ఆరాతీస్తున్న డిప్యూటీ సీఎం బూడి (ఫైల్)

నిత్యం ప్రజల్లోనే...

- 5 ఏళ్లుగా గ్రామాల్లోనే వైఎస్సార్‌సీపీ నేతలు
- గడపగడపకు తిరిగి సమస్యల పరిష్కారం
- 4 ఏళ్లుగా కానరాని టీడీపీ నాయకులు
- సీటు కోసం గ్రూపు రాజకీయాలు
- ఎన్నికలు రావడంతో గ్రామాల్లో హడావడి

నియోజకవర్గం : మాడుగుల

మండలాలు: మాడుగుల, కె. కోటపాడు, చీడికాడ, దేవరాపల్లి.

గ్రామ పంచాయతీలు 111	గ్రామాలు-190
	గ్రామ సచివాలయాలు 78



మాడుగుల మండలం గదబూరులో గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి (ఫైల్)

వైఎస్సార్ సీపీ చేపట్టిన కార్యక్రమం : గడపగడపకు మన ప్రభుత్వం

సందర్శించిన గ్రామాలు 190
నియోజకవర్గంలో మమేకమైన గడపలు -75,872
సచివాలయ పరిధిలో కేటాయించిన నిధులు -రూ.15 కోట్లు

టీడీపీ చేపట్టిన కార్యక్రమం : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ


తెలుసుకున్న సమస్యలు :
వర్గపోరుకు కారణంగా ప్రజలతో మమేకానికి దూరం
ఫలితం : మొక్కుబడి
ప్రస్తుత పరిస్థితి : ప్రజా సమస్యలపై పోరాడాల్సిన టీడీపీ నేతలు ముగ్గురూ గ్రూపులుగా విడిపోయారు. ప్రజల బాగోగులు పక్కన పెట్టి, ఎవరికీ వారే యుమనా తీరే అన్నట్టుగా ఉన్నారు.

మాడుగుల: నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన వెనుక వైఎస్సార్ సీపీ నాయకులు కృషి ఎంతో ఉంది. ప్రభుత్వంపై సమస్యలు పరిష్కరానికి ఒత్తిడి తేవాల్సిన ప్రతిపక్ష టీడీపీ నేతలు ప్రేక్షక పాత్ర వహించగా, వారి బాధ్యతలూ వైఎస్సార్‌సీపీ నేతలు సమర్థవంతంగా నిర్వర్తించారు. టీడీపీ చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నియోజకవర్గంలో అంతంత మాత్రంగానే సాగింది. ఈ కార్యక్రమం స్థానిక టీడీపీ నేతలు కలసికట్టుగా ఏనాడూ నిర్వహించ లేదు. ప్రజా సమస్యలు పరిష్కరించడం కన్నా ఆధిపత్య పోరు, గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యమిచ్చారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, మరో నేత పైలా ప్రసాదరావు గ్రూపులుగా విడిపోవడం వల్ల వీరికి సమస్యలు చెప్పడానికి ప్రజలు ఆసక్తి చూపలేదు.

ఇదే సమయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గంలో ఒక్కొక్క గ్రామ సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. రూ.15 కోట్లతో చేపట్టిన పనుల్లో 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. టీడీపీ చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు.



సంక్షేమ పథకాల గురించి వృద్ధురాలికి వివరిస్తున్న బూడి (ఫైల్)



మాడుగుల మండలం కింతలి వల్లాపురంలో గొలిగెడ్డపై పూర్తయిన వంతెన

పరిష్కారమైన ప్రధాన సమస్యల్లో మచ్చుకు కొన్ని...

- దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీలో బోడి గరువు, నేరేళ్లపూడి గ్రామాలకు స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి రహదారి లేక పోవడంతో డిప్యూటీ సీఎం బూడి ఆ గ్రామాలకు నడచి వెళ్లి వారి పరిస్థితులు తెలుసుకుని రూ.2 కోట్లతో గ్రావెల్ రోడ్డు నిర్మించారు. ఇదే మండలంలో గరిసింగి, డొర్రచెరువుల మారుమూల గ్రామాలకు రూ.5 కోట్లతో పక్కారోడ్ల ఏర్పాటు చేశారు.
- మాడుగుల మండలంలో రూ.7.40 కోట్లతో డి.గొటివాడ, సాగరం మీదుగా మాడుగులకు పక్కా రోడ్డుతోపాటు తాచేరుపై వంతెన నిర్మిస్తున్నారు. జాలంపల్లి పంచాయతీలో రావిపాలెం నుంచి సిరిపురం గిరిజన గ్రామానికి రూ.5.10 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నారు. రూ.40 లక్షలతో కింతలి వల్లాపురంలో గొర్రిగెడ్డపై వంతెన నిర్మించారు. రూ.9 కోట్లతో డి.గొటివాడ నుంచి రాజంపేట వరకు రహదారి, శంకరం పంచాయతీలో బొడ్డదేవు గిరి గ్రామానికి రూ.1.10 కోట్లతో సీసీరోడ్డు నిర్మించారు. తాటిపర్తి పంచాయతీ శివారు లక్ష్మంపేటకు రూ.80 లక్షలతో పక్కారోడ్డు నిర్మించారు. మాడుగుల పట్టణంలో రూ 5.40 కోట్లతో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, రూ.1.10 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ భవనాలు నిర్మిస్తున్నారు.
- చీడికాడ మండలంలో రూ.2 కోట్లతో అర్జునగిరి నుంచి చీడిపల్లికి రోడ్డుతోపాటు పసుపుగెడ్డపై వంతెన నిర్మించారు. ఏళ్లకాలం నుంచి ఎదురు చూస్తున్న గిరిజన గ్రామాలకు వీరభద్రపేట నుంచి కొండెంపూడి మీదుగా గొప్పూరుకు రూ.5.60 కోట్లతో రోడ్డు, ఎల్.బి. పట్నం నుంచి మాడుగులకు రూ.2.60 కోట్లతో రోడ్డు నిర్మాణం.
- కె. కోటపాడు మండలంలో చౌడువాడ నుంచి మల్లంపాలెం వెళ్లే రహదారిలో చుట్టుగెడ్డపై రూ.2.40 కోట్లతో వంతెన, సూరెడ్డిపాలెం నుంచి పైడంపేట వరకు రూ.5.60 కోట్లతో తారురోడ్డు నిర్మాణం. కె. కోటపాడు సీహెచ్‌సీని రూ.5.40 కోట్లతో ఆధునికీకరించి కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించారు.

సంక్షేమ పాలనను ఆదరించండి

రోలుగుంట: ఐదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధి చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు గెలుపు కోసం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా జానకిరాంపురంలో సర్పంచ్ లగుడు కృష్ణంనాయుడు, కుసుర్లపూడిలో సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, కొంతలంలో పార్టీ సీనియర్ నాయకులు కుంచంగి హరిబాబు, బంటు నానాజీ కార్యకర్తలతో కలసి ఇంటింటా తిరుగుతున్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలకు కమీషన్లు ఇచ్చుకుని ఏ విధమైన పనులు జరగక, అభివృద్ధికి నోచుకోక సామాన్యులు పడిన కష్టాలు గురించి వివరించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ వలంటీర్లతో ఇంటికే వస్తున్న పథకాలు. వారి సేవలు గురించి తెలియజేశారు. ఈ సేవలు మరలా కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేయాలని కోరారు.



కొంతలంలో కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తున్న సర్పంచ్ హరిబాబు, ఎంపీటీసీ నానాజీ

టీడీపీ, జనసేన పార్టీది దగా మేనిఫెస్టో

ఎన్నికల ప్రచారంలో చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ



ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ

రావికమతం: దగా మేనిఫెస్టోతో జనంలోకి వస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ కోరారు. రావికమతం, పెదపాచిల, చినపాచిల, గుమ్మాళ్లపాడు గ్రామాల్లో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. గత పాలనలో చంద్రబాబు హామీలిచ్చి నెరవేర్చకుండా మోసం చేసి ఇప్పుడు ఓటమి భయంతో బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని, తనను మళ్లీ గెలిపిస్తే మరింతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని విన్నవించుకున్నారు. నూడుల్స్ వ్యాపారి రామునాయుడును కలిసి కాసేపు నూడుల్స్ వేపుతూ ఆకట్టుకున్నారు. తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బంటు సన్యాసినాయుడు పాల్గొన్నారు.



కొత్తకోటలో ఓటు అభ్యర్థిస్తున్న ధర్మశ్రీ సతీమణి విజయ

కొత్తకోటలో ధర్మశ్రీ సతీమణి ప్రచారం

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ సతీమణి విజయ మంగళవారం కొత్తకోటలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. మహిళలను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ధర్మశ్రీని, ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, సర్పంచ్ కోన లోవ రాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, ఎంపీటీసీలు కుంచాలక్ష్మి, పూడి దేవ, పైల చినమ్మలు, నాయకులు శీలం గోవింద, శంకర్రావు, మహిళా నాయకురాలు లేగా ఉష పాల్గొన్నారు.

12 గ్రామాల్లో ధర్మశ్రీ ప్రచారం నేడు

రావికమతం: ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ మండలంలోని 12 గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు కన్నంపేట మొదలై, ఒమ్మవరంలో 8:00, మర్రివలసలో 9:00, ధర్మవరంలో 10:00, చీమలపాడులో 11:00, జెడ్.కొత్తపట్నంలో మధ్యాహ్నం 12:00, గంపవానిపాలెంలో ఒంటి గంటకు, దొండపూడిలో 4:00, మత్సవానిపాలెంలో 5:00, కిత్తంపేటలో 6:00, జెడ్.బెన్నవరంలో 7:00, కొత్తకోటలో 9:00 గంటలకు ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

చోడవరం: రైతుల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లక్ష్యమని ఆ పార్టీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ అన్నారు. గౌరీపట్నం, అంకుపాలెం, శ్రీరాంపట్నం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. రైతు సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎప్పుడూ పనిచేస్తూనే ఉందన్నారు. ఈ నెల 13న ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీని బలపర్చాలని కోరారు. వలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించి ఇంటి వద్దకే పింఛన్, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. నాయకులు కోన చంద్రరావు, నాగులాపల్లి రాంబాబు, నక్కా వరహాలు, ఎంపీటీలు మంగ జగన్నాథరావు, సరోజిని పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బూడి, అనురాధలను ఆశీర్వదించండి

దేవరాపల్లిలో డిప్యూటీ సీఎం బూడి సతీమణి రమణమ్మ ప్రచారం

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సతీమణి రమణమ్మ మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కొరుపోలు వారి కల్లాలు, ఎరుకుల వీధి (ఎస్టీ కాలనీ)లో పలువురు ఆమెకు సాదర స్వాగతం పలికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి దేవరాపల్లిని చరిత్రలో చిరస్థాయిలో నిలిచేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే బూడికి అండగా నిలవాలన్నారు. ప్రజలు మేలు కోరే సంక్షేమ ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాలని అభ్యర్థించారు. స్థానికేతురులైన టీడీపీ, బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ ప్రాంతంలో ఉండబోరన్నారు. డాక్టరు వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వరదపురెడ్డి లలితానాయుడు, గండిపడాల అప్పలరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కేవీ రమణ, రొంగలి నారాయణమ్మ, వరదపురెడ్డి చంద్రరావు, వేచలపు వాణి, సోమిరెడ్డి వరలక్ష్మి, గంగవంశం రజనీ, నమ్మి నాగరాజు, కొరుపోలు శ్రీను, వరదపురెడ్డి రమేష్ పాల్గొన్నారు.



దేవరాపల్లి ఎస్టీ కాలనీలో ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి సతీమణి రమణమ్మ

నేటి నుంచి బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ల నగదు

మాడుగుల రూరల్: ఎన్నికల నియమావళికి లోబడి సామాజిక పింఛనుదారులకు ఈ నెల పింఛను నగదును వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు ఎంపీడీవో ఆర్. కాశీప్రసాదురావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 11,952 మంది పింఛనుదారులకు గాను 3 కోట్ల 58 లక్షల 62 వేల రూపాయలు మంజూరు కాగా, వీరిలో 9,020 మందికి డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్టు తెలిపారు. మిగిలిన 2,932 మంది (దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వీల్‌చైర్, మంచానికి పరిమితమైనవారు)కి సచివాలయ సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి ఒకటి నుంచి ఐదో తేదీ లోపు అందిస్తారన్నారు.

రోలుగుంట: మే, జూన్ నెలలకు సంబంధించి పింఛన్ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు ఎంపీడీవో జాన్ లింకన్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో ఆయన మంగళవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. పింఛన్ ఇచ్చే విధానాన్ని లబ్ధిదారులకు సమాచారం ఇవ్వాలన్నారు.


ధర్మశ్రీ కుమార్తె స్వాతి విస్తృత ప్రచారం

రావికమతం: ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ కుమార్తె స్వాతి మండలంలో మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. గొంపలో ప్రచారం చేసిన ఆమె గ్రామ శివారులో పొలాల్లో రైతులను కలిశారు. అన్ని పథకాలు ఇంటింటికే ఇస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ధర్మశ్రీకి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచ్ కంట్రెడ్డి గోవింద పాల్గొన్నారు.

గొండుపాలెంలో రెండు పూరిళ్లు దగ్ధం

- రూ.2 లక్షల ఆస్తి నష్టం

కె.కోటపాడు: గొండుపాలెంలో మంగళవారం రెండు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఇక్కడ మధ్యాహ్నం సమయంలో తుపాకుల పార్వతి, తుపాకుల నందిని ఇళ్లు కాలిపోతుండగా, స్థానికులు ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదు. సమాచారం మేరకు సబ్బవరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ విషయం తెలుసుకున్న అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పార్వతి, నందినిలకు రూ.5 వేల చొప్పున సాయమందించారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని వచ్చేలా అధికారులతో మాట్లాడుతానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ దొగ్గ ఉమాశంకర్, బండారు అప్పలపాత్రుడు, వాలకాల ముత్యాలపాత్రుడు పాల్గొన్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి

పేదవారికి, పెత్తందారులకు పోటీ

- ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



చీడికాడలో ప్రసంగిస్తున్న ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

చీడికాడ: ప్రస్తుతం ఎన్నికలు పేదలకు పెత్తందారుల మధ్య పోరు అని అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం ఆయన వైఎస్సార్‌సీపీ మాడుగుల అభ్యర్థి ఈర్లె అనూరాధతో కలిసి చీడికాడ, తురువోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంతోనే ఈ రోజు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో పార్లమెంటు సభ్యుడిగా బరిలో దింపారన్నారు. సీఎం దయతో నియోజకవర్గంలో వంద తారు రోడ్లు వేయించానని, రూ 175 కోట్లతో వాటర్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా మార్చామన్నారు. అనుక్షణం అందుబాటులో ఉంటానని, గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి తేడా చూడాలన్నారు. చంద్రబాబు కుట్రతో వలంటీర్ల సేవలు నిలిచిపోయాయని, నెల రోజుల్లో తిరిగి మన ప్రభుత్వం వస్తుందని, మరలా వారి సేవలు కొనసాగుతాయన్నారు. కడపకు చెందిన బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను ఓడించాలన్నారు. మాడుగుల నియోజకవర్గంలో 55 ఏళ్ల తర్వాత మరొక ఆడబిడ్డ అనూరాధ పోటీలో ఉన్నారన్నారు. ఆమెకు, తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.